విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

జిల్లాలో సీఐలు బదిలీ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: గుంటూరు పోలీస్ రేంజ్ పరిధిలో పలువురు సీఐలు బదిలీ అయ్యారు.కళ్యాణ్ రాజు నెల్లూరు సంతపేటకు, అన్వర్ బాషా గుంటూరు రేంజ్ కార్యాలయానికి, పి.వెంకట నారాయణ నెల్లూరు వేదాయపాలెంకు,నరసింహారావు గుంటూరు రేంజ్ కార్యాల యానికి, శ్రీనివాసరావు నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషను, కె.వెంకటరెడ్డి గుంటూరు రేంజ్ కార్యాలయం బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ సీహెచ్ విజయరావు ఉత్తర్వులు జారీ చేశారు.

హైకోర్టు ఆదేశాలతో డిఇఓ విచారణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : హైకోర్టు ఆదేశాలతో మండలంలోని ఈపూరు వెంకన్నపాలెం ఉన్నత పాఠశాల స్థల వివాదంపై జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని మంగళవారం విచారణ చేశారు. ఈపూరు వెంకన్నపాలెం ఉన్నత పాఠశాల సర్వేనెంబర్ 762 లో 5 ఎకరాలు ఉండేదని, అయితే దానిని తలుకూరు బాలకృష్ణమూర్తి స్థలాన్ని ఆక్రమిం చారంటూ అదే గ్రామానికి చెందిన నాసిన సుబ్రహ్మణ్యం హైకోర్టును ఆశ్రయించారు. అదే సర్వే నంబర్లు తనకు ఎకరా స్థలం ఉందంటూ ఉన్నత స్థలాన్ని తాను ఆక్రమించలేదంటూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఉన్నత పాఠశాల స్థల వివాదంపై సమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలంటూ జిల్లా విద్యాశాఖ అధికారి గారికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఇరు వర్గాల నుండి

వేరువేరుగా విచారణ చేపట్టడమే కాకుండా, రెవెన్యూ అధికారుల నుండి కూడా ఆమె తీసుకున్నారు. అలాగే విద్యా కమిటీ చైర్మన్ ను, స్థానికులను కూడా అధికారులు విచా రిం చారు. పూర్తిస్థాయి నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు అందజేస్తానని, హైకోర్టుకు కూడా నివేదిక ఇస్తామని డీఈవో గంగాభవాని విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మనోహర్ బాబు, సర్వే యర్ , రెవెన్యూ అధికారులు , స్థానిక నాయకులు దువ్వూరు విశ్వమోహన్ రెడ్డి, తేజ రెడ్డి, పత్రి రత్నం, తి న్నెలపూడి హరినాథ్, ఈశ్వరయ్య, మారం రెడ్డి విక్రం రెడ్డి, ఇసనాక చంద్రశేఖర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, దువ్వూరు గోపాల్ రెడ్డి, దార సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - కలువాయి :స్థానిక విశ్వం హైస్కూల్ నందు ముందుగానే ఉగాది వేడుకలు నిర్వహించారు. పాఠశాల నందు పూజలు నిర్వహించి నూతన సంవత్సరం వద్దు అని ఉగాది ముద్దు అని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి ఉగాది సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎన్ పి ప్రసాద్ నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్ ఎస్ ఆర్ లో మెగా ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మండలం కడనూతుల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఆల్ఫోం మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సౌజన్యంతో ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ ఎంపికలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి గారు తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎంపికలకు జిల్లా నలుమూలల నుంచి 715 మంది హాజరు అయినట్లు తెలిపారు. ఈ ఎంపికులకు 28 సాఫ్ట్వేర్ మరియు నాన్ సాఫ్ట్వేర్ కంపెనీలు హాజరై దాదాపు 427 పైగా విద్యార్థిని విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు టెక్ మహేంద్ర, హావెల్స్, బ్లూ స్టార్, పానాసోనిక్ వంటి దిగ్గజ కంపెనీలు హాజరై ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ఆఫర్ లెటర్లను ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు కావలి ఎమ్మెల్యే కళాశాల చైర్మన్ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి చేతుల మీదగా అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకే కాకుండా జిల్లావ్యాప్తంగా నిరుద్యోగు లుగా ఉన్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించుట ఆర్ఎస్ఆర్ విద్యాసంస్థల లక్ష్యంగా పెట్టుకున్నామని సభా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి ఆ సంస్థ ప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు కళాశాల ఏవో ఆర్ వి రమణారెడ్డి, ప్లేస్మెంట్ అధికారులు ఏ మహేష్ రెడ్డి, బి శ్రీకాంత్ తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

ఐదు లక్షలతో సైడ్ కాలువ నిర్మాణం

విశాలాంధ్ర- మనుబోలు: మనుబోలు మండలంలోని జట్ల కొండూరు పంచాయతీలో ఐదులక్షలతో సైడ్ కాలువ నిర్మించడం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సహకారంతో , ఆవుల తులసి రామ్ యాదవ్ జట్లకొండూరు వైస్ ప్రసిడెంట్, ఆధ్వర్యంలో జట్లకొండూరు పంచాయితీలోని అరుంధతి వాడ లో 5 లక్షలతో సైడ్ కాలువల నిర్మాణం చేశారు. ఎపుడు వానలు వచ్చిన పైనుంచి వచ్చే నీరు ఇంటిమీద పడి ప్రజలు చాలా ఇబ్బంది పడేవారు. ఈ సైడ్ కాలువలు నిర్మాణం జరగడం వల్ల పైన నుంచి వచ్చే నీరు ఈ కాలువల నుండి చెరువులోకి వెళ్లేందుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి వచ్చిన తరువాత జట్లకొండూరు పంచాయితీ పూర్తిగ అభివృధి బాటలో వెళుతోంది. కాకాణికి అరుంధతి వాడ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలిపారు. కాకాణి సర్వేపల్లి నియోజకవర్గం కు శాశ్వత శాసనసభ్యులుగా ఉండాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ నెంబర్ బధిపూడి సురేష్, గృహసారధి ఈపూరు రవీంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలుమండలంలోని గురువింద పూడి గ్రామపంచాయతీలో నిర్మించిన ఎస్డబ్ల్యుపి షెడ్ చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని మనుబోలు ఎంపీడీవో గండవరపు వెంకటేశ్వర్లు విస్తరణ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య మంగళ వారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వర్మీ కంపోస్టు ఎరువును 1000 కేజీలు తయారుచేసి , ఒక కేజీ పది రూపాయలు చొప్పున రైతులకు అమ్ముటకు సిద్ధంగా ఉన్నదని పంచాయతీ కార్యదర్శి అనిత తెలిపారు. ఈ తనిఖీలో గ్రామ వైసీపీ నేత మన్నెమాల సుధీర్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది హరిహర రెడ్డి పాల్గొన్నారు. పంట తోటలో ఎక్కువ ఉత్పత్తి చేయుటకు వర్మీ కంపోస్టు అనగా సేంద్రియ ఎరువు ఎంతగానో ఉపయోగపడుతుందని కిలో పది రూపాయలు చొప్పున పంచాయతీ కార్యదర్శిని సందర్శించి రైతులు కొనుగోలు చేయవచ్చని సుధీర్ రెడ్డి చెప్పారు.

రాగిజావ తో పౌష్టికాహారం

విశాలాంధ్ర-కందుకూరు: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పలుకూరులో రాగి జావా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పలుకూరు గ్రామ సర్పంచి వీరమల్లు శ్రీను మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద కార్యక్రమం లో భాగంగా నేటి నుండి విద్యార్థులకు వారంలో మూడు రోజులపాటు రాగిజావ పంపిణీ చేయడం జరుగుతుందని దీనివల్ల విద్యార్థులకు పోషకాహారం లభ్యమయి రక్తహీనత నివారించ బడుతుందని తెలిపారు. మండల విద్యాశాఖ అధి కారి వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం అందించడం వల్ల విద్యార్థుల హాజరు ప్రభుత్వ పాఠశాలలో పెరిగిందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పివి రమేష్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందు లో భాగంగా నాడు నేడు అమ్మ ఒడి జగనన్న గోరుముద్ద విద్యా దీవెన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో డ్రాపౌట్ శాతం తగ్గిందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పున్నయ్య సుబ్బమ్మ ఉపాధ్యాయులు సల్మా సుల్తానా సిఆర్పి శ్రీనివాసరావు విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి నర్సింహారావు సచివాలయ సిబ్బంది సూరిబాబు సురేంద్ర మానస విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కందుకూరు: ఉమ్మడి చిత్తూరు నెల్లూరు ప్రకాశం జిల్లాలోని నియోజక వర్గ ప్రజలకు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చౌదరి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాదితో మొదలవుతుందని అన్నారు. ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఉగాది సందర్భంగా ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిం చారు.

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాది తో మొదలవు తుందని అన్నారు. ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఉగాది సందర్భంగా ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాం క్షించారు.

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను మాజీ శాసన సభ్యులు పోతుల రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది తెలుగువారి తొలి పండుగ, షడ్రుచుల సంగమమే జీవితమని తెలిపే పండుగ, ఒకటి మధురం, రెండు పులుపు, మూడు లవణము, నాలుగు కారం, ఐదు చేదు, ఆరు వగరు ఈ షడ్రుచులు కలిసిందే మన జీవితం అన్నారు. ఈ నూతన సంవత్సరం మన అందరి జీవితాల్లో ఆనందాలు చిగురించాలని,ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నారు.

కందుకూరు నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, అభిమానులకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు లోగిళ్ళలో ఈ ఉగాది పండుగ సరికొత్త శోభను తీసుకురావాలని , కొత్త ఏడాదిలో ప్రతి ఒక్కరి ఆలోచనలు, ఆశయాలు సఫలం కావాలని , సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో ప్రతి ఇల్లు కళకళలాడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

విద్యార్థులకు రాగి మాల్ట్ పంపిణీ

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: ఏ ఎస్ పేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన రాగి మాల్ట్ పంపిణీ ఏ ఎస్ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం అబ్దుల్ హమీద్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఏఎస్పేట ఎస్సై నరేష్ పాల్గొన్నారు. రాగి మాల్ట్(జావ) ఎస్ ఐ నరేష్ చేతుల మీదుగా ఉన్నత పాఠశాల నందు ఉదయం 11 గంటలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందిం చాలన్న సదుద్దేశంతో రాగి మాల్టను అందజేసింది అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పదిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి రూ.1116 బహుమతి

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.1116 బహుమతిగా అందజేస్తామని న్యాయవాది, హైకోర్టు బార్ అసోసియేషన్ లైఫ్ మెంబర్ ఇర్ల వెంకట రమణయ్య ప్రకటించారు. నెల్లూరు రంగ నాయకులపేటలోని పిఎం ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్రీన్ ఫోర్స్ ట్రస్ట్, కృష్ణ కల్చరల్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట రమణయ్య మాట్లాడుతూ ప్రపంచాన్ని మార్చ గలిగే శక్తి విద్యకే ఉందన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వరరావు 52వ డివిజన్ కార్పొరేటర్ అస్మా, జయప్రకాష్ ఆదర్శ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మురళీకృష్ణ పాల్గొన్నారు.

సర్పంచ్ చేతుల మీదుగా రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల పరిధిలోని చిలకపాడు పాఠశాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా (రాగి జావ)మరో పోషకాహారం చేర్చారు. ఆ రాగి జావ పంపిణీ కార్యక్ర మంలో చిలకపాడు సర్పంచ్ సిద్ధం రెడ్డి రమాదేవి చేతుల మీదుగా విద్యార్థుల కు రాగిజావ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్తు కొరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందుచూపు ఆలోచనతో విద్యార్థులకు మంచి చేసే ఆలోచనతో మంచి పోషక ఆహారాలను అందించే దిశగా ఈ కార్యక్రమం మొదలుపెట్టారని సీఎంని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలక పాడు సర్పంచ్ సిద్ధం రెడ్డి రమాదేవి, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు, స్కూల్ చైర్మన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఏపీ క్రీడాకారుల ప్రతిభ

విశాలాంధ్ర- నెల్లూరు: మార్చి నెలలోమూడు రోజులు పాటు జైపూర్ లో నిర్వహించిన రెండవ స్మాష్ రాకెట్ జాతీయ స్థాయి ఆటలో సీనియర్, పురుషులు మహిళలు డబల్ పోటీలో ఆంధ్ర మహిళా జట్టు తొలి సారిగా పాల్గొని మంచి ప్రతిభ కనపరచి జాతీయ స్థాయిలో మూడవ స్థానం కై వసం చేసుకొన్నారు. విజేత లకు, ప్రశంస పత్రాలు, కాంస్య పతకాలు అందుకొన్నారు పురుషులు ఈవెంట్ నాల్గవ స్థానం లో కై వసం చేసుకొన్నారు, మహిళా విజేత లు, విజయ, సుజాత, పురుషులు విభాగం లో మహేష్, క్రాంతి కుమార్, కరీముల్లా, సాయిబాబా లు నాల్గవ స్థానం సాధించారు, క్రీడాకారులను స్మాష్ రాకెట్ అసోసియేషన్ ఆంధ్ర అధ్యక్షులు, దేవిక, ప్రధాన కార్య దర్శి, సిరాజ్, లను అభినదించారు. 14రాష్ట్ర లు జాతీయ స్థాయి పోటీలో ఆంధ్ర క్రీడలు మంచి ప్రతిభ ను చూపారు. ఆంధ్రప్రదేశ్ కె వన్నె తెచ్చిన క్రీడలు అని చెప్ప వచ్చు. అన్నారు.

సీఐ నాగేశ్వరావుకి ఘన నివాళులు

విశాలాంధ్ర- మర్రిపాడు: డిపార్మెం ట్ మంచి ఆఫీసర్ ని కో ల్పో యిందని ఏఎస్సై శ్రీనివాసులు రెడ్డి పేర్కొ న్నారు. మర్రిపాడు మం డల కేంద్రంలోని పోలీస్టేషన్ లో సీఐ నాగేశ్వరరావు అకాల మరణానికి స్థానిక పోలీసు సిబ్బంది సంతాప సభ నిర్వహించి ఆయన చిత్ర పటానికి ఘన నివాళి అర్పించారు. హటాత్తుగా గుండెపోటు రావడం హుటాహుటిన హాస్పిటల్ కి తరలించడం వైద్యం అందిస్తున్న నేపథ్యంలో చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని ఆయన మరణం పోలీసు డిపార్మెంట్ లోని అందరిని కలిచివేసిందని అన్నారు.మర్రిపాడు పి ఎస్ సిబ్బందితో మంచి సంబంధం కలిగి ఉండి అందరి మనసులలో మంచి స్థానం ఏర్పారు చుకున్నారని పోలీస్ డిపార్మెంట్ ఒక మంచి సిన్సియర్ ఆఫీసర్ ని కోల్పోయింది అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పోలీసు సిబ్బంది మౌనం పాటించారు. దివంగత సీఐ నాగేశ్వరావు కుటుంబానికి పోలీసులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంతాప సభలో ఏ ఎస్సై శ్రీనివాసులు రెడ్డి, కే. భాస్కర్, మహిళా పోలీసులు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం : మేకపాటి

విశాలాంధ్ర- నెల్లూరు: కలిగిరి మండలంలోని కుమ్మర కొండూరు, లక్ష్మీపురం గ్రామాలలో రెండు రోజుల క్రితం అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను, ఇళ్లను ఉదయగిరి నియోజకవర్గం శాసన సభ్యులు మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి, వ్యవసాయ అధికారులతో కలిసి పర్యటించి పరచిలించారు. నష్ట పోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నష్ట పోయిన బాధితల విషయం కలెక్టర్ ద్రుష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం వచ్చేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శీనా నాయక్, ఎంపీడీఓ కళాదర్ రావు, వ్యవసాయ శాఖ అధి కారులు, జడ్పీటీసీ పాలూరి మాల్యాద్రి రెడ్డి,పలువురు వైసీపీ నాయకులు, రైతులు పాల్గున్నారు.

షిరిడి యాత్రలకు సూపర్ లగ్జరీ బస్‌లు ఏర్పాటు

విశాలాంధ్ర-కందుకూరు: షిరిడి యాత్రలకు సూపర్ లగ్జర్ బస్‌లును ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ భక్తుల సుప్రజా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ ప్రజలకు , పరిసర ప్రాంత ప్రజలకు కందుకూరు డిపో నుండి తేదీ ఎప్రిల్ 4న అరుణాచలం యాత్ర, ఎప్రిల్ 6న కర్ణాటక యాత్ర ,మే 1న షిరిడి యాత్రలకు సూపర్ లగ్జరీ బస్సులు బయలు దేరుతాయని ఆయన వివరించారు. కందుకూరు ,సింగరాయ కొండ ప్రాంత యాత్రికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఈ యాత్రలకు సంబంధిం చిన పోస్టర్లను కూడా ఆవిష్కరించారు. కందుకూరు డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ జాల్లపాలెం తిరునాళ్లకు సంబంధించి కందుకూరు డిపో బస్సులు నిలుపు స్థలం విషయంలో కొండేపి సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది , యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: చిరుధాన్యా ల్లో అధిక పోషక విలువలు ఉన్నాయని వాటిని తీసుకోవడం వల్ల గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండే అవ కాశం ఉంటుందని ఐసిడిఎస్ సూపర్వై జర్ లలితాంబ తెలిపారు. మంగళ వారం పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని కొత్త దళిత వాళ్ళ అంగన్వాడి పాఠశాలలో నిర్వహించారు. చిరు ధాన్యాలు పోషక విలువలు అనే అంశంపై తల్లులకు గర్భవతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అందులో అన్ని వయసుల వారికి అవసరమైన పోషక విలువలు ఉంటాయన్నారు. అవి ప్రతి చోట దొరికే అవకాశం కూడా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు సుగుణమ్మ, రాజేశ్వరి, నాగమణి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేచే రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-బిట్రగుంట: జగనన్నగోరు ముద్ద కార్యక్ర మంలో భాగంగా విద్యార్థులకు ఉదయం అల్పాహారంగా రాగి జావ అందించే కార్యక్ర మా న్ని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మంగళవారం కడ నూతలలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరు ముద్దలో విద్యార్థులకు అందిస్తున్న మెనూతో పాటు అదనపు పౌష్టి కాహారంగా మంగళవారం నుండి రాగి జావ అందించే కార్యక్ర మానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం వలన రాష్ట్రంలో 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠ శాలలలో 37,63,698 మంది విద్యార్థులకు 86 కోట్ల రూపాయ లతో లబ్ది చేకూరు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ మేకల సుజాత, జడ్పిటిసి మద్ది బోయినకీర్తన, ఎంపీడీవో గోవిందరావు, మండల విద్యాశాఖ అధికారి జయంత్ బాబు, వైకాపా మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు సొసైటీ అధ్యక్షుడు మాల్యాద్రి స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఉన్నారు.

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం కోసం జగనన్న గోరుముద్దలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు రాగి జావా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ పట్టణంలోని దళితవాడ ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగ పడుతుం దని అన్నారు. రాగిజావలో అనేక రకాల విటమిన్ల తో పాటు ఐరన్ మినరలు పుష్కలంగా లభిస్తాయని అవి విద్యార్థుల జ్ఞాపకశక్తిని పెంచుతాయన్నారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశా లల్లో మధ్యాహ్న భోజనం స్వీకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పుష్టి కరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందజేస్తుందన్నారు. సమపాళ్లలో పౌష్టికాహారం తీసుకోవడంతో కండ బలం తో పాటు పాటి బుద్ధిబలం పెరుగుతుందన్నారు. అనంతరం ఎంపీడీవో చేతుల మీదే రాగి జావా విద్యార్థులకు అందజేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాసరపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రామ సర్పంచ్ సయ్యద్ గౌస్, ఎంపిటిసి సుభాన్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాయంత్రం మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి, ప్రధానోపాధ్యాయులు షేక్ గాజుల ఫారుక్, అలీ ఖలీల్ ఉపాధ్యా యులు రామ్మోహన్ ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు బిజేపీ కందుకూరు పట్టణాధ్యక్షులు పివి రమేష్ యాదవ్ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాదితో మొదలవు తుందని అన్నారు. ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఉగాది సందర్భంగా ప్రజ లందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవిం చాలని ఆకాంక్షించారు. ఇంటర్మీడి యట్ విద్యార్థు లు మానసిక ఒత్తిడి లేకుండా ఎగ్జామ్స్ రాయా లన్నారు. తల్లిదండ్రులు చదువుతున్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను కాపులూరి మురళీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఉగాది తెలుగువారి తొలి పండుగ,ఈ నూతన సంవత్సరం మన అందరి జీవితాల్లో ఆనందాలు చిగురించాలని,ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు , తెలుగుదేశం పార్టీ అభిమానులకు , కార్య కర్తలకు శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలను నెల్లూరు టీడీపీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజలకు తెలుగు నూతన సంవత్సరం ఉగాదితో మొదలైతుం దన్నారు. ఉగాది పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుని ఆయురా రోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.

వియస్‌యులో అంతర్జాతీయ సంఘ సంక్షేమ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నందు సోషల్ వర్క్ విభాగం ఇమేజ్ కంప్యూటర్ సొసైటీ, హైమావతి వెల్ఫేర్ సొసైటీ సంయుక్తంగా అంతర్జాతీయ సంఘ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య విజయానంద్ కుమార్ బాబు ముఖ్యఅతిథిగా విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ సోషల్ వర్క్ చదివిన ప్రొఫెషనల్స్ సమాజానికి ఎంతైనా అవసరమని దీన్ని దృష్టిలో ఉంచుకొని సైన్స్ చదివే వారికి కూడా సోషల్ వర్క్ మెథడ్స్ ని పాఠ్యాంశాలలో చేరుస్తున్నామని తెలిపారు. అనంతరం ఇమేజ్ కంప్యూటర్ సొసైటీ స్థాపకురాలు మేరీ మంజుల గతంలో ఈ విశ్వవిద్యాలయంలో సోషల్ వర్క్ అభ్యసించి సమాజంలో సేవ చేస్తున్న పూర్వ విద్యార్థుల అయినటువంటి భవాని, కవిత, అరుంధతి, దివ్యలక్ష్మి, ఇమామ్ భాష, సాజిద్, దామోదర్ వినయ్ లను ప్రశంసాపత్రంతో సత్కరించారు .అనంతరం సోషల్ వర్క్ విభాగాధిపతి అయినటువంటి డాక్టర్ సునీత మాట్లాడుతూ ఉమ్మడి సామాజిక చర్య ద్వారా వైవిధ్యాన్ని గౌరవించడం అనే అంశం పై విద్యార్థులకు అవగాహనను కల్పిస్తూ రాబోయే రోజుల్లో వైవిధ్యం ద్వారా సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ అద్యాపకులు డాక్టర్ పి.సుబ్బారావు రాజు, డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ బి. వి సుబ్బారెడ్డి హైమావతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాలి

ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ డిమాండు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందన్నారు. ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన శాసన మండలి సభ్యులు కూడా ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కార దిశ గా పోరాటం చేయాలని వారు కోరారు. ఉమ్మడి సర్వీస్ రూల్స్ తొందరగా వచ్చే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేసి ఉపాధ్యాయుల ప్రమోషన్లకు ఆటంకం లేకుండా చేయాలన్నారు. మెర్జింగ్ విధానంలో ప్రాథమిక పాఠశాలలు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం వుందని, మెర్జ్ కాని పాఠశాలల ను అలాగే వుంచాలన్నారు. ఉన్నత పాఠశాలలో రెండు మాధ్యమాలను కొనసాగించాలన్నారు. ఇప్పుడు వున్న సెమిస్టర్ విధానాన్ని రద్దు చేయాలని, పిఎఫ్, ఏపీజిఎల్ఐకి సంబంధించి లోన్లు, సరెండర్ లీవ్ బిల్లులు సంవత్సరం నుంచి పెండింగ్‌లో ఉన్నాయని ఆ బకాయిలు వెంటనే చెల్లించాలని హాస్పిటల్లో అన్ని అనారోగ్యాలకు హెల్త్ కార్డ్ ఉపయోగించు కొనే విధంగా ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల జీతాలను ఒకటవ తేదీన జమఅయ్యే విధంగా చేయాలని, స్కూల్ మెయింటెనెన్స్ గ్రాంట్ పూర్తిగా వేయాలని ప్రతి పాఠశాల కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లించాలని సూచించారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు 98 డీఎస్సీ వాళ్లను అలాట్ చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఎక్కడ ఏకోపాధ్యాయ పాఠశాలలు వుండకుండా చర్యలు చేపట్టాలన్నారు. మిడ్ డేమీల్స్‌పై బాధ్యతలను ప్రధానోపాధ్యాయులకు తప్పించి సచివాలయం సిబ్బందికి ఇవ్వాలన్నారు. టాయిలెట్ ఫోటోలు నుంచి తప్పించాలని, ఎంఎ తెలుగు అర్హత కలిగిన వారికి ప్రమోషన్ కల్పించాలన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువ నెపంతో పాఠశాలలను మూసివేయకూడదన్నారు. ఈ విషయాలపై నేడు జరిగిన ఆల్ యూనియన్స్ మీటింగ్‌లో ఎపి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ తమ డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిందని ఆ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు బచ్చుదేవిడ్, చిన్నబాబు, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదనరావు తెలిపారు.

అంగన్‌వాడీల పై ప్రభుత్వ దౌర్జన్యం

- హక్కులపై ఉద్యమిస్తే అరెస్టులా
- చట్టసభలు చర్చలకు వేదిక కావాలి తోపులాటలకు కాదు
- బిజెపి జిల్లా నేత బోలా శీను

విశాలాంధ్ర -మనుబోలు: అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించక పోవడంతో ఉద్యమం చేస్తే వారిని ప్రభుత్వం అరెస్టులు చేయడం దారుణమని జిల్లా బిజెపి నేత బోలా శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా అరెస్టులతో అడ్డుకోవాలని ప్రయత్నం చేయడం ప్రభుత్వ దుర్మార్గపు విధానం అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ లో పోరాడే హక్కు ను ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. శాసనసభ లో ఈరోజు జరిగిన సంఘటన లు ప్రజాస్వామ్య వాదులను ఆందోళన కు గురి చేస్తోందన్నారు. చట్ట సభలు గౌరవం కాపాడుక పోతే ప్రజలకు చులకనౌతామన్న విషయం గుర్తించాలని హితవు పలికారు. చర్చలకు వేదిక గా ఉండాల్సిన చట్టసభ తోపులాటకు కేంద్రం గా మారడం ఆందోళన కలిగించే అంశంగా ఉందన్నారు.

అసెంబ్లీ ఘటనపై వైసీపీ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సోమవారం అసెంబ్లీ లో స్పీకర్‌పై టిడిపి సభ్యులు దాడికి దిగటం, అడ్డుకోవడానికి ప్రయత్నించిన వైసీపీ శాసన సభ్యులపై దుర్భాషలాడుతూ దాడికి దిగడంపై శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైసీపీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు పందింటి కామరాజు, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షుడు పాలకీర్తి రవి ఆధ్వర్యంలో విఆర్‌సి సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం టిడిపి నాయకుల ఆగడాలపై నిరసన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం పొదలకూరు నరసారెడ్డి కాలనీ, ఎమ్మార్వో కాలనీ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. బిట్-3 ఎంపీటీసి గంగవరపు లక్ష్మీ కళ్యాణి చేతుల మీదుగా విద్యార్థులకు గ్లాసుల్లో రాగి జావ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి కాకాణి ఆదేశాలతో కార్యక్రమం ప్రారంభించామన్నారు. విద్యార్థు లకు పౌష్టికాహారం అందించాలన్న మంచి ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి నాంది పలికినట్లు తెలిపారు. అనంతరం పేరెంట్స్ కమిటీ సభ్యులు ఆమెను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మదిర శ్రీనివాసులు, స్థానిక వార్డు మెంబర్లు గుంటి భాస్కర్, బసవనూరు హరి ప్రసాద్, నాయకులు గంగవరపు వేణుగోపాల్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉగాది సందర్భంగా మన ఊరి వంటకాలు ఫుడ్ ఫెస్టివల్

విశాలాంధ్ర - నెల్లూరు సిటీ: సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఉగాది సందర్భంగా మన ఊరి వంటకాలు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యుగంధర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాల్ని తెలుగుతనాన్ని చెప్పే పండుగ ఉగాది అని ఆ పండగ సందర్భంగా ఉగాది పచ్చడి తో పాటు మన ఊరి వంట రుచితో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో సంస్కృతి సాంప్రదాయ విలువలు నేర్పేందుకు ఇలాంటి పండుగలు నిర్వహిస్తున్నామని పాఠశాలలో ప్రతి పండగ కార్యక్రమాలు నిర్వహిస్తూ మన సంస్కృతిని విద్యార్థులకు తెలియజేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మురళి రెడ్డి పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు రామ్మోహన్ , రూపేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నెల్లూరు నగరం లోని మునుమూడు బస్టాండ్ సెంటర్ నుండి ప్రదర్శనగా బయలుదేరి జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు సంబంధం లేని పనులు కూడా తమ చేత చేయించు కుంటూ ఇబ్బందులు గురి చేస్తున్నారని, మాట వినకపోతే మిమ్మల్ని ఇబ్బంది గురి చేస్తామంటూ బెదిరిస్తున్నారని దీనిపై జిల్లా జిల్లా వైద్యాధికారి స్పందించాలని లేని పక్షంలో సమస్య పరిష్కరించే వరకు కార్యాలయం ముందు బైఠాయిస్తామని తెలిపారు. స్పందించిన జిల్లా వైద్య శాఖ అధికారి ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్ల వద్దకు వచ్చి సమస్యను తెలుసుకున్నారు. వెంటనే ఈ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

నగర ప్రజలకు శోభకృత్ నామ ఉగాది శుభాకాంక్షలు: మేయర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగు సంవత్సరాది అయిన శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నెల్లూరు నగర ప్రజలందరికీ మేయర్ స్రవంతిజయవర్దన్ శుభాకాంక్షలను మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు వారి సంస్కృతి, సంప్ర దాయాలకు ప్రతిరూపంగా నిలుస్తుందని అన్నారు. ఉగాది పచ్చడి లాగే అందరి జీవితాలు షడ్రుచుల సంగమంగా మారాలని, నగర ప్రజలందరూ ఈ ఉగాది పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మేయర్ స్రవంతిజయవర్ధన్ ఆకాంక్షించారు.

బడి పిల్లలకు పౌష్టికాహారం రాగి జావ ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జగనన్న గోరుముద్ద ద్వారా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం క్యాంపు కార్యా లయం నుంచి వర్చువల్ విధానం ద్వారా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథకంలో ఇప్పటికే సమూల మార్పులు చేసి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతి రోజూ బలవర్ధకమైన, మెరుగైన, రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారం అందిం చడంతో పాటు ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అందించి విద్యార్థుల్లో రక్తహీనత, పోషకాల లోపాన్ని నివారించేందుకు వారానికి 3 రోజుల పాటు బెల్లంతో కూడిన రాగి జావను విద్యార్థులకు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న 37,63,698 మంది విద్యార్థులకు దీని ద్వారా ప్రయోజనం చేకూరనున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. ఏటా రూ.86 కోట్ల అదనపు వ్యయంతో రాగి జావ అందిం చాలని ప్రభుత్వం నిర్ణయించిందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాం గణంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు, కందుకూరు శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి లతో కలసి జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు రాగి జావ అందచేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. విద్యార్థులకు రాగి జావను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన రెడ్డి చేతుల మీదుగా రాగి జావ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా వుందన్నారు. జగనన్న గోరుముద్ద లో భాగంగా విద్యార్థులకు రాగి జావ అందించడం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపం, రక్త హీనత లోపాన్ని నివారిం చడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. రాగి జావ ద్వారా జిల్లాలోని 2,590 పాఠశాలల్లో 1,81,327 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందని చైర్ పర్సన్ అరుణమ్మ వివరించారు. కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాలతో పాటు సంక్షేమ రంగాలను ముందుకు తీసుకెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డ్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని విద్య రంగంలో ఎన్నడూ లేనివిధంగా అనేక మార్పులు తీసుకొస్తోందని అందులో భాగంగా నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని గోరుముద్ద ద్వారా ఎప్పటికప్పుడు రోజు వారి మెనూలో మార్పు చేస్తూ సంపూర్ణమైన పోషణ అందించేలా మెనూను రూపొందించారన్నారు. ప్రతి రోజు మన జిల్లా లోని 2,590 పాఠశాలల్లో 1,81,327 మంది విద్యార్థులకు దీని ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమాల వలన ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు

పెరగడం జరిగాయన్నారు. జిల్లాలో మరింతగా విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రోజు ప్రారంభించిన కార్యక్రమంలో విద్యార్థులందరికి వారానికి మూడు రోజులు పాటు రాగి జావ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వా ములైన ఇస్కాన్ ట్రస్ట్, సత్యసాయి బాబా ట్రస్ట్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గంగా భవాని, సమగ్ర శిక్ష ఆడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ ఉషారాణి, ఇస్కాన్ ట్రస్ట్ ప్రతినిధులు స్వామి చంద్రకేశవ దాస్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ ప్రారంభం

విశాలాంధ్ర-రాపూరు: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగం గా మంగళవారం రాగి జావ సాంప్రదాయ ఆహారం అదనం గా పిల్లలు కోసం వారి ఆరోగ్యం పెరుగుదలకు, శక్తి సామర్థ్యాలు కోసం ఇప్పటి నుండి రాగిజావ కూడా ఇస్తున్నారని రాపూరు మండలం గోనుపల్లి జిల్లాపరి షత్ ఉన్నత పాఠశాల ప్రదానో పాధ్యాయులు అచార్య నాగేం ద్ర కుమార్ తెలిపారు. నా గేంద్ర కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకం గా రాష్ట్రంలోని 44,392 పాఠశాలల్లోని 1 నుండి 10 వ తరగతి విద్యార్థినీ వి ద్యార్థులకు సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో రాగి జావ అందిం చు కార్యక్రమం చేపట్టారు. అందు లో భాగంగా రాపూరు మండలం గోనుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు మంగళవారం ఉదయం11.30ని పాఠశాలలోరాగిజావ కార్యక్రమంను గోనుపల్లి గ్రామ సర్పం చ్ గోతాటి నా రాయణమ్మ , మండల విద్యాశా ఖాధికారి గుండవోలు శ్రీనువాసులు ప్రా రంభించారు.ఎంఈఓ విద్యార్థు లకు రాగిజావ పంపిణీ గురించి తెలిపారు. ప్రధానోపాధ్యా యులు ఆచార్య నాగేంద్ర కు మార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు నరేంద్ర, శ్రీనువాసులు, పరం ధామయ్య, ప్రసాద్, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, ప్రభావతి , విజయ, డా. ప్రశన్న కుమార్ (సిఆర్‌పి,గుండవోలు పాఠశాలల సముదాయం) పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు శంకరమ్మ, రాగి జావను విద్యార్థులకు అందించారు. ఆయా ఆదిలక్ష్మి వాచ్ మెన్ నరసింహులు పా ల్గొన్నారు.

రైతుల కరెంటు మోటార్ల కరెంటు పై మరొక బాధుడు: టిడిపి

విశాలాంధ్ర-రాపూరు: రాష్ట్రంలో రైతులు వాడుతున్న కరెంటు మోటార్లకు కరెంటు బిల్లు సంవ త్సర మొత్తానికి కలిపి ఒకే సారి కట్టాలని రైతులను పీడిస్తు న్నా రని,ఈ సైకో పాలన లో రైతు ల పై మరొక బాదుడని తెలుగు దేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘ వరెడ్డి తెలియజేసారు. కొండ్ల పోడి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు వాడుతున్న కరెంటు మోటార్లకు సంవత్సరం మొత్తానికి కలిపి ఒకేసారి బిల్లు చెల్లిం చాలని రైతులను వేధించడం సబబు కాదని, ప్రస్తుతం రైతులు పండించిన పంటలకు గిట్టు బాటు ధరలు లేక సతమతమ వుతున్నారని,మరోవైపు వడగళ్ల వర్షాలతో పంటలు దెబ్బతిని నానా బాధలు పడుతుంటే, ఇ ప్పటికే పదిసార్లు కరెంట్ చార్జీలు పెంచిందే బారమై,ఇబ్బంది లు పడుతున్న రైతులపై సంవ త్సరం బిల్లు ఒకేసారి కట్టాలని సచివాలయ విద్యుత్ ఆసిస్టెం ట్ ఇంజినీర్స్ రైతులను వేధిం చడం సరికాదని,వారి భాదలను,చేతి కందిన పంట తుఫాన్ బీభత్సం లో నాసినమై ఇబ్బం దు లో వుంటే వారిని అదుకోవాలసిన ప్రభుత్వం ఇబ్బందులు పెట్టొద్దని, రైతులను అదుకోవా లని ప్రభుత్వాన్ని బాదుడు ఆపండి బాధ్యత తీసుకోవాలని కోరారు.

బాధిత రైతులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర- జలదంకి: ఈనెల 18న కురిసిన అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతన్నల కు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని టిడిపి నాయకులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జలదంకి మండలంలోని గట్టుపల్లి ఎల్ ఆర్ అగ్రహారం తదితర గ్రామాలలో జలదంకి మండలం టిడిపి అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి పలువురు నాయకులతో కలిసి ఆయన దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రైతులు పడుతున్న బాధలను చూసి ఆయన చలించిపోయారు. వరి పంటలకు పెట్టుబడులు అన్నీ పెట్టి, పంటలు పండించి తీరా వరి కోసుకునే సమయానికి వడగల్లవాన తో వడ్లు అన్నీ నెలారాలాయన్నారు. మిర్చి, పత్తి పంటలు కూడా దెబ్బతిన్నాయని పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించా లని డిమాండ్ చేశారు. జలదంకి మండల తహసీల్దార్ కార్యాలయంలో శిక్షణ లో ఉన్న కలెక్టర్ విద్యాధరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల వినోద్ నాయుడు, సీనియర్ నేత వంటేరు జయచంద్రారెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం రైతు విభాగ బాధ్యులు పూనూరు భాస్కర్ రెడ్డి, పచ్చ పెంచలనాయుడు, మందపల్లి మాల్యాద్రి, యువ నాయకులు తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - నెల్లూరు: కొండాయపాలెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు ఉగాది సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కర్ రావు ఉగాది పచ్చడిని విద్యార్థులకు అందజేసి మాట్లాడుతూ షడ్ర చుల సమ్మేళనమే మన జీవితమని ఉగాది నుండే మన తెలుగు సంవత్సరం మొదలవుతుందని అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్ వాలంటీర్లు వినీత, రాశి పేరెంట్స్ కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలో కూడా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో రాగిజావా ఉదయం 11.30 గంటలకు ప్రారంభించారు. రాపూరు మేజర్ పంచాయ తీ పరిధి లోని సచివా లయం 2 పరిధిలోని సైదాదుప ల్లి,రామిరెడ్డిపల్లి పలు పాఠశాల విద్యార్థులకు రాపూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ భూపతి జయమ్మ గోరుముద్దలు లో అదనంగా రాగిజావా పిల్లలకు అందించారు. వీరితో పాటు జెసిఎస్ ఇంచార్జీ నారాయణరెడ్డి, వైఎ స్ఆర్ సిపి నాయకులు భూపతి జయరామయ్య, మట్టెం మునిం ద్ర యాదవ్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాలకొండ మాజీ చైర్మన్ ను పరామర్శించిన దివి శివరాం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని చుండి గ్రామానికి చెందిన మాలకొండ మాజీ చైర్మన్ టిడిపి సీనియర్ నాయకులు చెరువుపల్లి చినమాల్యాద్రి తనకు ఆరోగ్యం బాగులేక ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని తన గ్రామానికి వచ్చిన విషయం తెలుసుకున్న కందుకూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం వారి సతీమణి సౌభాగ్యమ్మ చెరువుపల్లి చినమాల్యాద్రి ని మంగళవారం చుండి గ్రామంలోని వారి నివాసంలో పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముతకని బ్రహ్మయ్య, చెరువుపల్లి సాంబయ్య పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యమే జగనన్న ధ్యేయం: సర్పంచ్

విశాలాంధ్ర -వలేటివారి పాలెం: ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వపాఠ శాల విద్యార్థుల ఆరోగ్య సంరక్షణ కోసం రాగిజావ అమలుకు ఏ టా 80 కోట్లు అదనంగా జగన న్న ప్రభుత్వం ఖర్చు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని చుండి సర్పంచ్ ఇరుపని సతీష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ' జగనన్న గోరుముద్దు ' కార్యక్రమంలో భాగంగా ' రాగి మాల్ట్ డ్రింక్ ' విద్యార్థులకు ఉదయం పూట పౌష్టికా హారం అందించుటకు ప్రవేశ పెట్టిన కార్యక్రమంను మంగళవారం చుండి ఆదర్శపాఠశాలలో చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, చుండి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ చేతుల మీదుగా విద్యార్థులకు రాగి జావ అందించారు.ఈ సంద ర్భంగా మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్న సంస్కరణలు చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకొని ప్రతి రోజూ విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేసి వారికి పోషకాహారాన్ని అందించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. చిన్నారుల పోషకాహార లోప నివారణకు జగనన్న గోరుముద్ద పథకంలో బాగంగా ప్రతిరోజు పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట అందించడం జరుగుతుందని, ఈ రాగిజావ వారంలో మూడు రోజులు అందించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించటం తో పాటు వారి ఆరోగ్యం పై దృష్టి పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా 37 లక్షల 63 వేల698 మంది విద్యార్థులకు ,44392 ప్రభుత్వ, ఎయిడేడ్ పాఠశాల లకు మధ్యాహ్న భోజనం అయ్యే ఖర్చుకు అదనం గా ప్రభుత్వం రాగిజావ కార్యక్రమానికి సంవత్సరానికి 86 కోట్లు భరించడం చిన్న విషయం కాదు అని వారు తెలిపారు. మండలం లోని వివిధ పాఠశా లలలో ఈ రాగిజావ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్, చుండి సర్పంచ్ ఇరుపని సతీష్, ఆదర్శపాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ్ పక్వాడపై అవగాహన

విశాలాంధ్ర-మనుబోలు: కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి ఆదేశాల మేరకు వెంకటాచలం ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి సూచనలతో మనుబోలు మండ లం కోదండరాపురం ఎస్టేట్ కాలనీ అంగన్వాడి కేంద్రంవద్ద మంగళవారం మనుబోలు సెక్టార్ అంగన్వాడి సూపర్వైజర్ రమణమ్మ పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్టి కాలనీలో ఈమె ఈ కార్యక్రమం ప్రారం భించి మాట్లాడుతూ ఆరు సంవత్సరాల్లో పిల్లలు,తల్లులు, గర్భిణీలకు, పోషకాహార లోపం గురించి తెలియజేసి ఆ లోపాన్ని అధిగమించాలంటే పోషక విలువలు మెండుగా ఉన్నా ఆహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. చిన్నారులకు ,గర్భిణీలకు ,బాలింతలకు, అంగన్ వాడి కేంద్రా లలో అందించే పౌష్టికాహారం గురించి వివరించామన్నారు.ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవడం వలన అనేక శారీరిక లాభాలు కలుగు తాయన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సుగుణమ్మ, మునెమ్మ ,సుజిన, జ్యోతినిర్మల, విజయ , మహిళా పోలీసులు కావ్య ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోషణ్ పక్వాడ్

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐ.సి.డి. యస్ ప్రాజెక్టు రాపూరు మండలం సైదాపురం మండలాల పరిధిలో ప్రతి అంగ న్ వాడీ సెంటరు లో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ఈనెల 20వ తేదీ నుండి ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహి స్తామని అందులో భాగంగా రాపూ రు మండలంలోని చెల్లటూరు కె. ఆర్.డ్యామ్, కుమ్మరి గుంట కేంద్రాలలో అంగన్వాడి సూపర్ వైజర్ శారదాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెపినాపి సెక్టార్ సూపర్ వైజర్ శారదా దేవి మా ట్లాడుతు మొదటిరోజైన మంగ ళవారం ర్యాలీ నిర్వహించడం జరిగిందని, మిబెట్స్ (చిరుధా న్యాలు) గురించి వాటి పోషక విలువలు గురించి వేపినాపి సెక్టారు సూపరు వైజరు శారదాదేవి రాపూ రు మండలం లోని చెల్లటూరు ఎస్ టీ కాలని అంగ న్ వాడి సెంటర్ లో, కె.ఆర్.డ్యామ్, కు మ్మరిగుంట అంగన్వాడి సెంటర్లో తల్లులకు, కిషోర బాలికలకు సమావేశం జరిపి వీరికి గర్భవతులు, బాలింతలు, పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి, అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే వైఎస్ కె కిట్స్, బాలామృతం,గుడ్లు,పాలు ఎలా తీసుకోవాలి? వాటివల్ల తల్లి,బిడ్డ ఎదుగుదల గురించి తెలిపారు. ప్రతి అంగ న్వాడి కేంద్రాలలో జరిగే కార్యక్రమాల గురించి ప్రతి అంగన్‌వాడీ టీచర్ ప్రతి ఇంటికి వెళ్లే కార్యక్రమంలో గురించి తెలపాలని కార్యకర్తలకు తెలిపామని సూపర్ వైజర్ శారదా దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పి.సూజాత, టి.చందనా, ఏ.సర స్వాతి,మహిళా పోలీస్ సిహెచ్ రాజమ్మ, తల్లులు, కిశోర బాలికలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

దేవాన్ష్ జన్మదిన సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్ లోని అన్న క్యాంటీన్‌లో నారా దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముత్తినేని రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. నారా దేవాన్ష్ నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, భార్గవ్, వేణు, నవీన్, నరహరి, సునీల్ పాల్గొన్నారు.

అపోలో హాస్పిటల్‌లో ఉమెన్స్ డే సందర్భంగా స్కానింగ్ మిషన్ ప్రారంభం



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: డిఇఎక్స్ఎ స్కానింగ్ పరీక్షను ము ఖ్యంగా ఎము కలు బలంగా ఉన్నా యా? లేదా బలహీనంగా ఉన్నా యా? అని గుర్తించడానికి ఉప యో గిస్తారు. ఈ డిఇఎక్స్ఎ స్కానింగ్ ద్వారా ఎముకల్లో కాల్షియం, ఫాస్ఫేట్, మినరల్స్, కొవ్వు శాతం తగిన మోతాదులో ఉన్నాయో లేదో గుర్తించవచ్చు. ఈ స్కానింగ్ ముఖ్యంగా ఎముకల బలహీనతను తద్వారా వచ్చే సమస్యలను గుర్తిస్తుంది. ఈ పరీక్షను ఆడవాళ్లకి మెనోపాజ్ సమయంలో , ఎక్కువ మోతాదులో మద్యం తీసుకునే వాళ్లకి, విటమిన్ డి లోపం ఉన్న వాళ్లకు, స్టెరాయిడ్స్ ఎక్కువ రోజులు తీసుకొన్నవాళ్లకి, ఆర్థిటిక్స్ సమస్య ఉన్న వాళ్లకి చేస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాం సతీష్, సిఈఓ నవీన్, ఆపరేషన్ హెడ్ బాలరాజు, హెచ్ ఓడి డాక్టర్ గాయత్రి, డాక్టర్ ప్రమేష్, డాక్టర్ షబానా, డాక్టర్ అర్షియా తదితరులు మాట్లాడారు. నెల్లూరు ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అతి తక్కువ ఖర్చుతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి: మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: నేడు ఉగాది పండుగ సందర్భంగా ప్రజలు నూతనో త్సాహం తో, సుఖసంతోషాలతో జీవించాలని కందు కూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం అన్నారు. మంగళవారం వలేటివారిపాలెం మండలంలోని వలేటివారిపాలెం సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానం ను దివి శివరాం సతీమణి దివి సౌభాగ్యమ్మ తో కలిసి దర్శించుకు న్నారు. ప్రధాన పూజారి సాయి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రజలు, టిడిపి కార్యకర్తలు నాయ కులు ఈ ఏడాది సుఖ సంతోషాలతో జీవించాలని స్వామి వారిని మనస్ఫూర్తిగా కోరుకున్నామని తెలిపారు. నేడు జరగబోయే ఉగాది పండుగ సందర్భంగా మీ కష్టాలు తీరిపోయి మీ జీవితంలో సంతోషాలు నిండాలని అన్నారు. ముందుగా ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ఉగాది పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగ జరుపుకోవాలని వారు కోరా రు.ఈ పూజా కార్యక్రమంలో దివి తిరుపతి నాయుడు, గుత్తా కొండయ్య,వీరమాస అంజయ్య పాల్గొన్నారు.

ఈ రోడ్డుపై ప్రయాణిస్తే అనారోగ్యం!

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఇదీ మట్టి రోడ్డు అనుకుంటే పొరపాటే. ఇది నెల్లూరు రూరల్ మండలంలోని ములుమూడి సమీపంలో వున్న తారురోడ్డు..2021 లో వచ్చిన వరదలకు ఈ రోడ్డు నామ రూపాల్లేకుండా పోయింది. అభివృద్ధి పనులకు నిధులు విడుదల కాక పోవడంతో, గుంతలను లేకుండా చేసే క్రమంలో అక్కడక్కడా వున్న తారును జెసీబీతో తొలగించడంతో ఇప్పుడు ఇలా తయారైంది. దాదాపు ఒకటిన్నర సంవత్సర కాలంగా వాహన చోదకులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తూ దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతూ అవస్థలు పడుతున్నారు. పూర్వంలా తారురోడ్డు ఎప్పుడు నిర్మిస్తారా అని ఎదురు చూస్తున్నారు.

విద్యార్థులకు రాగిజావ పంపిణీ

విశాలాంధ్ర-మనుబోలు: జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాగిజావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే డేవిడ్ మాట్లాడుతూ ఇప్పటికే మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి గారి చొరవతో రాగిజావ కార్యక్రమం జరుగుతోందని ఇకమీదట రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తరపున ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, పిల్ల లందరూఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యవంతంగా ఉంటూ బాగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ నెంబర్ అనమాల ప్రభాకర్ రెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సునీత,మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



విశాలాంధ్ర -కొండాపురం: మండలం లోని ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు రాగి జావ పంపిణీ జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం మోడల్ స్కూల్ లో యం యి ఓ రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ రాగి జావ పిల్లల ఆరోగ్యం పెరుగుదలకు,శక్తి సామర్థ్యాలు కోసం రాగిజావ ఇస్తూన్నారని తెలియజేసారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించటం తో పాటు వారి ఆరోగ్యం పై ప్రభుత్వం దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వ, ఎయిడేడ్ స్కూల్ లకు మధ్యాహ్న భోజనంకు అదనంగా ప్రభుత్వం రాగిమల్ట్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, విద్యార్థినీ విద్యార్థులకు సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో రాగి జావ అందించు కార్యక్రమం చేపట్టడంజరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్‌పిజి సిలిండర్ల ధర పెంపుదలపై రాజ్యసభలో ప్రశ్నించిన బీద మస్తాన్ రావు



విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: రాజ్యసభలో బీద మస్తాన్ రావుపెట్రోలియం సహజవాయువు మంత్రిని ప్రశ్నిస్తూ దేశీయ ఎల్‌పిజి ధరలో 80 శాతం పెంపును ప్రభుత్వం ఏ విధంగా సమర్థిస్తుంది? దేశీయ ఎల్‌పిజి ధరలో ఇటీవలి సిలిండర్ ధర రూ. 1000 రూపాయలకు మించి పెరిగింది వాస్తవం కాదా? ఎల్‌పిజి ధరను నిర్ణయించే విధానం ఏమిటి? ధరను నిర్ణయించే విధానాన్ని ప్రభుత్వం పరిశీలించేందుకు పరిగణిస్తుందా? అలా అయితే, దాని వివరాలు కాకపోతే, దానికి కారణాలు ఏమిటి? అని కేంద్ర పెట్రోలియం సహజవాయువు శాఖల మంత్రిని ఆయన ప్రశ్నించారు. అందుకు కేంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖల మంత్రి రామేశ్వర్ తేలి సమాధాన మిస్తూ భారతదేశం తన దేశీయ ఎల్‌పిజి వినియోగంలో 60 శాతం కంటే ఎక్కువ గ్యాస్ ను దిగుమతి చేసుకుంటుందని, సగటు దేశీయ ఎల్‌పిజి ధరలపై ఆధారపడిన సౌదీ కాంట్రాక్ట్ ధరలు మెట్రిక్ టన్ను ధర 2019-20 లో వున్న యుఎస్ డాలర్స్ 454 నుండి 2021-22 కి యుఎస్ డాలర్స్ 693 కి పెంచబడిందని, 2022-23 ఫిబ్రవరి లో సౌదీ సీపీ మరింతగా పెరిగి యుఎస్ డాలర్స్ 790 ఎంటికి చేరిందని చెప్పారు. అయినప్పటికీ, ప్రభుత్వం దేశీయ ఎల్‌పిజి ధరను మాడ్యులేట్ చేస్తూనే ఉందని తెలిపారు.ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు దేశీయ ఎల్‌పిజి అమ్మకంపై భారీగా నష్టపోయాయని, ఈ నష్టాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఇటీవల ఒక్కసారి సహాయం కింద ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు రూ. 22000 కోట్లు పరిహారంగా 21.05.2022 నుండి చెల్లించిందన్నారు. ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కోసం 14.2 కిలోల సిలిండర్‌కు రు. 200 వరకు రక్షిత సబ్సిడీని 2022-23 సంవత్సరానికి 12 రీఫిల్‌ల వరకు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఢిల్లీ లో ఎల్‌పిజి దేశీయ రిటైల్ అమ్మకపు ధర 14.2 కిలోల సిలిండర్‌కు రు. 1003 అని, నాటికి ఢిల్లీలో దేశీయ 14.2 కిలోల సిలిండర్‌కు ఆర్ఎస్‌పి ధర రూ. 1103 అని, కానీ పిఎంయువైకి వినియోగదారులకు అందించే ధర సిలిండర్‌కు రు. 903 అని పెట్రోలియం సహజవాయువు శాఖల మంత్రి రామేశ్వర్ తేలి సమాధానమిచ్చారు.

నష్టపోయిన ప్రతి రైతునీ ఆదుకోవాలి

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: అకాల వర్షాలతో సంగం మండలం తలుపూరుపాడు ప్రాంతంలో దెబ్బతిన్న వరి పైరును పరిశీలించిన సందర్భంగా మీడియాతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వరి, మిర్చి, పత్తి, శనగ, అరటి తదితర పంటలకు లక్ష ఎకరాల్లో నష్టం వాటిల్లిందన్నారు. నెల్లూరు జిల్లాలో ఆరు వేలకు పైగా ఎకరాల్లో వరి, వెయ్యి ఎకరాల్లో శనగ దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారు..మిగిలిన పంటలకూ తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంటనష్టాన్ని అంచనా వేయడంలో విస్తీర్ణాన్ని అధికారులు చాలా తక్కువగా చూపుతుండటం దురదృష్టకరం అన్నారు. నష్టాలను మళ్లీ అంచనావేసి బాధితరైతులకు త్వరితగతిన పరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరుతున్నామన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఏ ఏడాది కూడా రైతులకు కనీస మద్దతు ధర దక్కలేదని, ఏటా పుట్టికి రూ.4 వేలకు పైగా నష్టపోవడమే ప్రపంచ వ్యాప్తంగా ఆహార కొరతతో ధాన్యానిక 'ధరవస్తుందని ఆనందపడే సమయంలో అకాల వర్షాలు, వడగండ్లు పడి రైతులకు కడగండ్లు మిగిల్చాయన్నారు. రైతులు కష్టాల్లో ఉండి నష్టపోతుంటే ఈ వ్యవసాయ మంత్రులకు కనీసం పలకరించే తీరిక లేదన్నారు. ఇప్పటి మంత్రి కాకాణితో పాటు గతంలో ఉన్న కన్నబాబుకు కూడా ఆ ఆలోచనే రాకపోవడం దుర దృష్టకరం అన్నారు. ఇప్పటికైనా కల్లిబొల్లి మాటలు పక్కన పెట్టి నష్టపోయిన రైతులను ఆదుకోవడంపై దృష్టిపెట్టండి అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డితోపాటు గ్రామానికి పలు రైతులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.